This Booklet contains 20 printed pages.
इस पुस्तिका में 20 मुद्रित पृष्ठ हैं।

# AK14II

Test Booklet No.
परीक्षा पुस्तिका संख्या

## PAPER—II / प्रश्न-पत्र—II

## TELUGU LANGUAGE SUPPLEMENT / तेलुगु भाषा परिशिष्ट

## PART—IV & V / भाग—IV & V

Test Booklet Code
परीक्षा पुस्तिका संकेत

**N**

Do not open this Test Booklet until you are asked to do so.
इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।

Read carefully the Instructions on the Back Cover (Pages 19 & 20) of this Test Booklet.
इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए गए निर्देशों को ध्यान से पढ़ें।

**For Instructions in Telugu see Page 2 of this Booklet.**
**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें।**

### *Instructions for Candidates :*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part—IV (Language—I) **OR** Part—V (Language—II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part—I, and Part—II OR III from the Main Test Booklet and Parts—IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part—IV and Part—V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Blue/Black Ballpoint Pen only** for writing particulars on this page/marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **N**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **Two** Parts—IV and V, consisting of **60** Objective-type Questions and each carrying 1 mark :

   Part-IV : Language-I (Telugu) . (Q. Nos. 91-120)
   Part-V : Language-II (Telugu) (Q. Nos. 121-150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu Language have been given. **In case the language(s) you have opted for as Language-I and/or Language-II is a language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that Language. The languages being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

### *परीक्षार्थियों के लिए निर्देश :*

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है उन परीक्षार्थियों के लिए जो या तो भाग—IV (भाषा—I) **या** भाग—V (भाषा—II) का उत्तर तेलुगु भाषा में देना चाहते हैं, लेकिन दोनों नहीं।
2. परीक्षार्थी भाग—I, एवं भाग—II या III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग—IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग—IV व भाग—V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर-पत्र पर निशान लगाने के लिए केवल **नीले/काले बॉलपॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का संकेत **N** है। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर-पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में दो भाग—IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं तथा प्रत्येक 1 अंक का है :

   भाग–IV : भाषा-I (तेलुगु) (प्रश्न सं० 91-120)
   भाग–V : भाषा-II (तेलुगु) (प्रश्न सं० 121-150)
7. भाग–IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग–V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से सम्बन्धित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है/हैं, तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लें। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ़ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर-पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

Name of the Candidate (in Capitals) : ____________________
परीक्षार्थी का नाम (बड़े अक्षरों में)

Roll Number (in figures) : ____________________
अनुक्रमांक (अंकों में)

(in words) : ____________________
(शब्दों में)

Centre of Examination (in Capitals) : ____________________
परीक्षा-केन्द्र (बड़े अक्षरों में)

Candidate's Signature : ____________________
परीक्षार्थी के हस्ताक्षर

Invigilator's Signature : ____________________
निरीक्षक के हस्ताक्षर

Facsimile signature stamp of Centre Superintendent ____________________

**18-II**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

# AK14II

పరీక్ష పుస్తక సంకేతం

**N**

ప్రశ్న పత్రం—I

## తెలుగు భాష సప్లిమెంట్

## భాగము IV మరియు V

మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవ వద్దు.

ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.

పరీక్షార్థులకు సూచనలు :

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండింటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము–I మరియు భాగము–II లేక IIIలకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం/నలుపు రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేతం **N**. జవాబు పత్రాలలో సైడ్-2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) 60 ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించడమైనది:

   భాగం—IV : భాష—I (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం—V : భాష—II (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అంటే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.
8. పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య (అంకెలలో) : ____________________

(అక్షరాలలో) : ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) : ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of Centre Superintendent ____________________

పరీక్షార్థి తెలుగును భాష—Iగా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

## భాగము IV : భాష I

### తెలుగు

సూచన : ఈ క్రింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి **(91–105)** :

**91.** విద్యార్థులు అర్థాలను సంప్రదించటం ద్వారా తమ సంభాషణా సామర్థ్యాన్ని పెంచుకుంటున్నారంటే, వాళ్ళు ...............

(1) వారి అధ్యయనానికి సంబంధించిన అనుమానాలను తీర్చమని ఉపాధ్యాయునితో మాట్లాడటం

(2) వాళ్ళు అర్థం కోసం తరచుగా నిఘంటువును సంప్రదిస్తున్నారని

(3) సమాచారాన్ని పంచుకుంటున్నారని, వివరణలు అడుగుతున్నారని, అవగాహన చేసుకొంటున్నారని అర్థం

(4) వ్యాకరణ నిర్మాణాలు ఉపయోగించటం

**92.** భాషా నైపుణ్యాలు క్రింది క్రమంలో సులభంగా వస్తాయి

(1) వినటం, చదవటం, మాట్లాడటం, రాయటం

(2) మాట్లాడటం, వినటం, చదవటం, రాయటం

(3) వినటం, మాట్లాడటం, రాయటం, చదవటం

(4) వినటం, మాట్లాడటం, చదవటం, రాయటం

**93.** ఈ క్రింది పద్ధతిలో భాష నేర్చుకోవటం అనేది చక్కగా జరుగుతుంది

(1) తరగతి గదిలో నియంతృత్వ వాతావరణం వున్నప్పుడు

(2) రూపంలోనూ, శబ్దంలోనూ తమ మాతృభాషకు దగ్గరగా వున్నప్పుడు

(3) తమకు కాలేజి అడ్మిషన్ రావటం సులభతరం అయినప్పుడు

(4) తమ జీవితానికి అవసరమైన విలువలు, లక్ష్యాలతో ముడిపడి వున్నప్పుడు

**94.** ఈ అభ్యాసంలో విద్యార్థులను కొన్ని జవాబుల పట్టిక నుంచి శీర్షికతో కూడిన సమాధానాలు గుర్తించమని అడగటం జరుగుతుంది.

ఇన్‌పుట్ వాచకంలో ఆడియో రికార్డింగ్ వినిపించటానికి ముందు ఎటువంటి సమాచారం వస్తుంది. కనుక అసలు విద్యార్థులు చేసేది –

(1) ఇన్‌పుట్‌లోని అంశాలను నిమగ్నతతో ఊహించటం

(2) వాస్తవాలను సరిచేసుకోవటం

(3) ప్రశ్నలకు సమాధానాలు వూహించటం

(4) లోపించిన సమాచారాన్ని పూరించటం

**95.** విద్యార్థులకు మాట్లాడడం కోసం మాట్లాడడం అంటే సంతోషం.

ఈ కార్యక్రమాన్ని ఈ క్రింది దానిలో ఒకదాని ద్వారా ప్రయోజనాత్మకంగా మార్చవచ్చు.

(1) ఉపయోగార్థకం ఒక నిర్దిష్ట పదాల పట్టిక ఇవ్వడం

(2) సరైన నిర్మాణం, ఉచ్చారణలను నొక్కి చెప్పటం

(3) రాయటం/చదవటం ద్వారా విస్తృత కల్పించటం

(4) అంతిమంగా విద్యార్థులు అభ్యాసాన్ని పూర్తి చేసేందుకు సహకరించటం

96. మానవ ఆలోచన మరియు శక్తివంతమైన వ్యక్తీకరణల (రాయటం/మాట్లాడటం) మధ్య మౌలికమైన సంబంధం ఈ క్రింది వానిలో ఒకదానికి సంబంధించింది.

(1) ఉచ్చారణ

(2) విరామ చిహ్నాలు

(3) నొక్కి చెప్పటం

(4) వ్యాకరణ నిర్మాణాలు

97. ఉపాధ్యాయుడు వ్యాకరణ నిర్మాణ సూత్రాలను దృశ్యాల ద్వారా పరిచయం చేస్తాడు. విద్యార్థులు ఈ నిర్మాణాలను శక్తివంతంగా రాసేందుకు, మాట్లాడేందుకు వాడుకుంటారు. ఈ పద్ధతిని ............... అంటారు.

(1) నిర్మాణాత్మక పద్ధతి (constructive)

(2) ఆగమన పద్ధతి (inductive)

(3) నిగమన పద్ధతి (deductive)

(4) కుదింపు పద్ధతి (reductive)

98. విద్యార్థులు రాసిన వాటిలో తప్పులు సరిదిద్దేందుకు ఉపాధ్యాయుడు ఈ క్రింది వాటిలో ఒక పద్ధతి అనుసరించినట్లయితే ఉపయోగం ఉంటుంది.

(1) విద్యార్థులు తమ తప్పులను తామే దిద్దుకు నేంత వరకు అభ్యాసాలు చేయించటం

(2) సరైన సమాధానాలు బోర్డుపై రాయటం

(3) తప్పు సమాధానాలు సరిదిద్దటం

(4) మౌలికమైన తప్పులను ప్రతీకల ద్వారా చూపించినప్పుడు విద్యార్థులు తమకు తాముగా తను తప్పులను దిద్దుకోగలుగుతారు

99. విద్యార్థులు తరగతి గది లోపల, వెలుపల కూడా L1 లేక L2 ఉపన్యాసాలను వినటం కష్టతరంగా భావిస్తారు. దీన్ని ఈ క్రింది దానిలో ఒక పని చేయటం ద్వారా పరిష్కరించవచ్చు.

(1) మాతృభాష ఉపయోగించేవాళ్ళ చేత బోధింపచేయటం ద్వారా

(2) L2, L3 విద్యార్థులకు క్లాసులు పెంచటం ద్వారా

(3) భాషలను ఎక్కువగా ఉపయోగించటం ద్వారా

(4) L1కు దగ్గరగా వుండే మరొక భాషను ఎంచుకోవటం ద్వారా

**100.** విద్యార్థులు తమ అధ్యయనంలో అపరిచిత అర్థాలు ఎదుర్కొన్నప్పుడు వాళ్ళ పూర్తి వాచకాన్ని తెలుసుకోవటానికి కావలసిన శిక్షణ –

(1) సులభతరమైన వాచకాలను ఎంచుకోవటం

(2) వెంటనే నిఘంటువును సంప్రదించమని చెప్పటం

(3) ఉపాధ్యాయుడినో, పొరుగువారినో అడగమని చెప్పటం

(4) సందర్భానుసారంగా అర్థాన్ని ఊహించటం నేర్పటం

**101.** ఈ క్రింది వాటిలో ఏది అత్యున్నత అధ్యయన అవగాహనను సూచిస్తుంది?

(1) విద్యార్థి స్వంత పదాలను తిరిగి వ్రాయటం, వాచకాల నుంచి తీసుకున్న అసంపూర్తి వాక్యాలను ఉపయోగించటం, వాచకంలోని విభిన్నమైన అర్థాలను గుర్తించటం

(2) అంశాలను రాసుకోవటం, ప్రముఖ పదాలను గుర్తించటం, వాచకంలోని వివిధ అర్థాలను గుర్తించటం

(3) విద్యార్థి స్వంత పదాలను, కీలకమైన పదాలను తిరిగి వ్రాయటం

(4) విద్యార్థి స్వంత పదాలను తిరిగి రాయటం, వాచకాల నుంచి తీసుకున్న అసంపూర్తి వాక్యాలను ఉపయోగించటం, వాచకంలోని విభిన్నమైన అర్థాలను గుర్తించటం

**102.** ఒక రచనలో విశ్లేషించాల్సిన మొదటి అంశం

(1) వాక్య నిర్మాణం

(2) స్పష్టంగా తెలిసిన పదాల పరిమితి

(3) విషయానికి చెందిన ప్రాసంగికత మరియు అది అందించే భావాలు

(4) పదాల విస్తృతి

**103.** ఒక భాష నేర్చుకోవటంలో .......... బోధన ప్రత్యేకమైన అధ్యయనానికి, విస్తృతమైన సమాచార సంప్రదింపుకు, సాధించిన విషయాల పునః ప్రతిష్ఠి నెలకొల్పటానికి సాధ్యమౌతుంది.

(1) దూర

(2) నియమబద్ధమైన

(3) కంప్యూటర్ సహాయక

(4) ప్రత్యక్ష

**104.** మాతృభాష మాట్లాడే విద్యార్థులు, లక్ష్యభాష మాట్లాడే విద్యార్థులు కలసి వుండే తరగతి చాలా ఉపయోగం, ఎందుకంటే, అది ...............

(1) విద్యార్థులు తక్కువగా మాట్లాడుతారు కాబట్టి అవరోధాలు వుండవు

(2) లక్ష్య భాషను నేర్చుకునే విద్యార్థులను, మరొక భాష నేర్చుకునేందుకు పురికొల్పుతుంది

(3) ప్రత్యేకమైన ప్రాజెక్ట్ పని చేసేందుకు ఆస్కారం కల్పిస్తుంది

(4) ప్రతి భాషలో మరిన్ని అభ్యాసాలు చేయటాన్ని సమర్థిస్తుంది

**105.** ఒక విద్యార్థి తాను నేర్చుకున్న జ్ఞానాన్ని అనువర్తింప చేయలేక పోవచ్చు. ఉదాహరణకు పదాలకు సంబంధించిన సమస్యలలో వాక్యాలను సమీకరణాల్లోకి మార్చలేకపోవచ్చు. అలాగే చలన సంబంధమైన విషయాలను గుర్తించలేక పోవచ్చు. దీనికి పరిష్కారం –

(1) ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మరింత తేలికయిన అభ్యాసాలు ఇవ్వటం

(2) అతనిని/ఆమెను బాగా చదివే విద్యార్థులతో కలపటం

(3) మరింత సాధారణ, సాధారణ సంక్లిష్ట అభ్యాసాలను జాగ్రత్తగా ఇవ్వటం

(4) ఒక అభ్యాసాన్ని పూర్తి చేయటానికి ఎక్కువ సమయం ఇవ్వటం

సూచనలు: ఈ క్రింది అంశము చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి **(106–114)** :

తెలుగు సాహిత్యాన్నే కాదు, ఏ భారతీయ సాహిత్యాన్నైనా చారిత్రక దృష్టితో అధ్యయనం చేయాలంటే భారత ఉపఖండం మొత్తం చరిత్రను భూమికగా తీసుకోవలసి ఉంటుంది. తెలుగు సాహిత్యంతో పాటు అనేక భారతీయ ప్రాంతీయ భాషా సాహిత్యాలు ఫ్యూడల్ యుగంలో ప్రారంభం అవుతాయి. ఫ్యూడల్ యుగంలో భారత దేశంలోని పెద్ద పెద్ద సామ్రాజ్యాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న రాజ్యాలుగా ఏర్పడినా, ఈ రాజ్యాల ఎల్లలు, సరిహద్దులు ఎప్పటి కప్పుడు మారుతూ రాజకీయాలు, భౌగోళిక స్వరూప స్వభావాలు అస్థిరంగా ఉన్నా అధికార వర్గం స్వరూప స్వభావాలలో, ఆర్థిక సంబంధాలలో, భూముల స్వత్వ స్వామ్యాలకు సంబంధించిన విషయాలలో ఇంచుమించు దేశం అంతా ఒకే విధమైన వ్యవస్థ కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం భారత దేశంలోని ప్రాంతీయ రాజ్యాల భూభాగాలన్నీ ద్వీపాలుగా, చీలికలుగా కాక సన్నిహితంగా ఉండటమే. యూరోపియన్ ఫ్యూడలిజానికి భారతదేశపు ఫ్యూడలిజానికి కల ప్రధాన భేదానికి కారణం కూడా ఇదే. యూరప్ ఖండంలోని రాజ్యాలు సన్నిహితంగా చేరి లేక చిన్న చిన్న ద్వీపాలుగా చీలి ఉండటం, సముద్రతీరాల ద్వారా వస్తువుల ఎగుమతి, దిగుమతి వ్యాపారం మీద వాటి ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండటం కనిపిస్తుంది. వాటి ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం పైన ఆధారపడి లేదు. బానిస విధానం ప్రధానంగా ఉండి బానిసలతో తయారు చేయించిన వస్తువులను ఎగుమతి చేయటం, ప్రతిగా తమకు అవసరమైన ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవటం జరిగేది. యూరోపియన్ ఫ్యూడల్ వ్యవస్థలో రాజకీయాలతో, పరిపాలనతో సంబంధం ఉన్న పురోహిత వర్గం లేదు. రోమన్ చట్టం మొదలైన వాటిలో మతానికి, నైతిక విషయాలకు ప్రాధాన్యం లేదు. అందువల్ల బ్రాహ్మణ సాహిత్యం లాంటిది అక్కడ కనిపించదు. ఇదే దశలో భారతదేశ పరిస్థితి దీనికి భిన్నంగా ఉంటుంది. భారత ఉపఖండం సన్నిహితంగా చేరిఉన్న విస్తృతమైన భూభాగం, పరస్పర వ్యాపార సంబంధాల కారణంగా, అభివృద్ధి చెందిన రేవుల కారణంగా ఉపఖండంలోని అసంఖ్యాకంగా ఉన్న ప్రాంతీయ రాజ్యాలు సంబంధాలు లేని విడి భాగాలుగా చీలిపోలేదు. విభిన్న రాజ్యాలను

పరిపాలిస్తుండిన అధికార వర్గం ఆర్థికంగా, సాంస్కృతికంగా, పరిపాలనాపరంగా సమాన స్వభావం కలిగి ఉండేది.

**106.** భారతీయ భాషా సాహిత్యాన్ని అధ్యయనం చేయటానికి భూమికగా వుండవలసిన అంశం

(1) కథనాత్మక

(2) చారిత్రక

(3) ఆధ్యాత్మిక

(4) భౌగోళిక

**107.** భారతీయ భాషా సాహిత్యం మొదలైన యుగం -

(1) పురాతన యుగం

(2) ఆధునిక యుగం

(3) ఆధునికానంతర యుగం

(4) ఫ్యూడల్ యుగం

**108.** భారతదేశంలోనే ప్రాంతీయ రాజ్య భూభాగాల మధ్య .............. కన్పిస్తుంది.

(1) సాన్నిహిత్యం

(2) ఘర్షణ

(3) వైవిధ్యం

(4) ఆర్థిక వ్యత్యాసం

**109.** ఈ క్రింది వాటిలో ఒకటి నిజం. అది ఏది?

(1) భారత దేశమంతా చీలికలు చీలికలుగా వుంది

(2) భారత దేశమంతా కుల ఘర్షణలు ఒకే రకంగా వున్నాయి

(3) భారత దేశమంతా ఆర్థిక వ్యత్యాసాలు వున్నాయి

(4) భారత దేశమంతా వర్గ స్వభావం ఒకే రకంగా వుంది

**110.** భారత దేశ ఫ్యూడలిజానికి, యూరోపియన్ ఫ్యూడలిజానికి వున్న వ్యత్యాసం -

(1) వ్యవసాయంపై ఆధారపడి వుండటం

(2) భూభాగాల మధ్య సన్నిహితత్వం లేకపోవటం

(3) భూభాగాల మధ్య సన్నిహితత్వం వుండటం

(4) మత ఘర్షణలు జరగటం

**111.** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఈ క్రింది వాటిలో దేనిపై ఆధారపడి వుంది?

(1) పరిశ్రమలపై

(2) దేనిపై లేదు

(3) వ్యవసాయంపై

(4) ఖానిసలపై

**112.** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా.............. పై ఆధారపడి వుంది.

(1) దేనిపైనా కాదు

(2) ఖానిసలపై

(3) పరిశ్రమలపై

(4) వ్యవసాయంపై

**113.** రోమన్ చట్టాలు ఏర్పడటంలో ఈ క్రింది విషయాలకు ప్రాముఖ్యత లేదు

(1) చారిత్రక విషయాలకు

(2) మత విషయాలకు

(3) సాంస్కృతిక విషయాలకు

(4) ఆర్థిక విషయాలకు

**114.** భారతదేశ ఫ్యూడల్ యుగంలో -

(1) వలసలు ప్రారంభమయ్యాయి

(2) మత ఘర్షణలు జరిగాయి

(3) సంస్కరణలు రూపుదిద్దుకున్నాయి

(4) పెద్ద సామ్రాజ్యాలు విచ్ఛిన్నమయ్యాయి

సూచనలు: ఈ క్రింది పద్యాన్ని చదివి సమాధానాలు వ్రాయండి **(115–120)** :

కందకము వోలె సుజనుడు
క్రిందంబడి మగుడ మీదికిన్నెగయుఁజుమి
మూఢుడు మృత్పిండము వలె
గ్రిందంబడి యడగియుండుఁ గృహణత్వమునన్

**115.** పై పద్యంలో కవి సుజనుని ఎవరితో పోల్చాడు?

(1) పూబంతి

(2) ఇంతి

(3) పంక్తి

(4) బంతి

**116.** సుజనుడి లక్షణం

(1) ఓడినా నిశ్చలంగా వుండటం

(2) పైకి లేసటం

(3) జయించటం

(4) పైకి లేవటం

**117.** మూఢుడిని దేనితో పోల్చటం జరిగింది

(1) వెన్న ముద్ద

(2) ఇనుప ముద్ద

(3) బెల్లం ముద్ద

(4) మట్టి ముద్ద

**118.** ఎవరు "క్రిందంబడియడగియుండుఁ గృహణత్వమునన్"?

(1) తాపసి

(2) మూఢుడు

(3) దుర్జనుడు

(4) పిచ్చివాడు

**119.** 'సుజనుడు' అంటే –

(1) మంచివాడు

(2) జనం కలవాడు

(3) సుగ్రీవుడు

(4) సూత్రధారి

**120.** 'మృత్పిండము' అంటే –

(1) మట్టి కుండ

(2) మట్టిముద్ద

(3) మృత్యువు

(4) మృతి చెందిన పిండము

పరీక్షార్థి తెలుగును భాష—IIగా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

## భాగము IV : భాష II

### తెలుగు

సూచనలు: ఈ క్రింది ప్రశ్నలను చదివి సరియైన సమాధానములను ఎన్నుకోండి **(121–135)** :

**121.** భాషను నేర్చుకొనేవారు తమ స్వంత జ్ఞానాన్ని నిర్మాతలుగా చూడబడుతారు. ఒక భాషా తరగతి గదిలో దీనిని ఈ క్రింది వానిలో ఒకదాని ద్వారా సాధించవచ్చు

(1) విద్యార్థుల వ్యక్తిగతమైన ప్రాజెక్టు పనిని పరిశీలించి దానిని అభివృద్ధి పరచటానికి సూచనలు చేయటం

(2) విద్యార్థులను తమకు సౌకర్యవంతంగా యున్న భాషలో మాట్లాడమనటం

(3) విద్యార్థుల సామర్థ్యానికి అనువైన నేర్చుకొనే అంశాలను అందుబాటులో వుంచడం

(4) నేర్చుకొనే క్రమంలో విద్యార్థులకు వ్యక్తిగతమైన మరియు జతలుగా చేయటానికి అవకాశం యుండే పరస్పర చర్చలకు అవకాశం యిచ్చే అభ్యాసాలను అందించటం

**122.** ఒక ఉపాధ్యాయుడు లక్ష్య భాషను విద్యార్థులు సౌకర్యవంతంగా మాట్లాడగలిగే వాతావరణాన్ని కల్పించడం దానికి అలవాటు పడటం అనేది ఈ క్రింది వాటిలో ఒకదాని ద్వారా చేస్తారు.

(1) దృశ్యాల ద్వారా

(2) విద్యార్థులను తమకి సౌకర్యమైన భాషలో సంభాషింపనీయటం

(3) సాధారణ తరగతి ప్రతిస్పందనలు వాక్య ప్రయోగాలను నొక్కి చెప్పడం అందుకు సంబంధించి నమూనాలు యివ్వడం ద్వారా

(4) తరచుగా లిఖిత మరియు మౌఖిక విశ్లేషణ చేయటం ద్వారా

**123.** భాషను మనం సహజంగా వాడినప్పుడు మనం చేసే పని ................

(1) శక్తివంతముగా మాట్లాడటం మీద దృష్టి పెడతాం

(2) ఏమి చెప్పాలని అనుకొంటున్నాం అనే దానిమీద, అర్థం మీద, ఎక్కువ దృష్టి పెడతాం కాని, ఎలా చెప్పాలనే దాని మీద, అంటే రూపం మీద కాదు

(3) తల్లిదండ్రులు మాట్లాడే తీరు వింటూ ఉంటాం

(4) తెలిసిన పదాలతో మనకు మనం చదువుకొంటూ వుంటాము

**124.** విద్యార్థులను శ్రవణ మాధ్యమం మీద ఆధారపడి ప్రత్యేకమైన నోట్సు వ్రాయమనటం జరుగుతుంది. దీనిని ................

(1) పదజాలము

(2) సమాచార బదలాయింపు

(3) ఊహించి చెప్పడం

(4) జ్ఞప్తికి తెచ్చుకొనుట

**125.** ఈ క్రింది తరహా ప్రశ్నలు ఏ నైపుణ్యాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు?

* నీ పాకెట్‌మనీతో గతవారం నీవు ఏమి కొన్నావు?
* మీ నగరం/పట్టణం దేనికి ప్రసిద్ధి?
* ఇంట్లో వారికి ఏ విధంగా నీవు సహాయపడతావు?
* నీ అలవాట్ల గూర్చి కొన్ని వివరాలు ఇవ్వు.

(1) పదజాల సంబంధ

(2) మాట్లాడే

(3) రాసే

(4) వినికిడి

126. విద్యార్థులు వ్యాకరణం, భాష నమూనాలను కలిపి చూసినప్పుడు వారు గుర్తించే విషయం

(1) వ్యాకరణం నేర్చుకోవటానికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలి

(2) మౌలిక సంభాషణకి వ్యాకరణం అత్యవసరం

(3) రచనాశైలి వ్యాకరణం చేత ప్రభావితం చేయబడుతుంది

(4) సంభాషణా ప్రయోజనాన్ని తమ సంభాషణా నైపుణ్యాపు కళాత్మకాభివృద్ధిని

127. చాలా మంది విద్యార్థులకి వ్రాయటం అనేది సంక్లిష్టమైన మరియు సవాలుతో కూడిన విషయం. అందువల్ల ఉపాధ్యాయులు మొదటిగా ఈ క్రింది వానిలో ఒకదాని పట్ల దృష్టి సారించాలి.

(1) స్పష్టమైన అర్థాన్ని యివ్వటానికి అవసరమైన వ్యాకరణ భావనలను అందించడం

(2) వ్యాకరణ నిర్మాణాల అభ్యాసం చేయించడం

(3) లక్ష్య భాషకు సంబంధించిన వ్యాకరణం పైన కాక ఉపయోగంపై విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించటం

(4) చాలా సులభమైన ఉదాహరణలు యివ్వడం

128. వ్యాకరణ బోధన అనేది ఈ క్రింది వానిలో ఒకదానిలో చాల సహజంగా కలిపి యుంటుంది.

(1) ఉపాధ్యాయులు తరచుగా చిన్న చిన్న వ్యాకరణ తరగతులు నిర్వహించినప్పుడు

(2) విద్యార్థులు తమ స్వంత రచనలలోని తప్పులను సరిదిద్దుకొని తిరగ వ్రాసినప్పుడు

(3) ఉపాధ్యాయులు సంబంధము నైపుణ్యాలను గూర్చి బోధించినప్పుడు

(4) రాయటానికి, చదవటానికి ముందు ఎక్కువ సమయాన్ని వ్యాకరణ అభ్యాసాలకు కేటాయించినప్పుడు

129. సాధారణ భాష సంబంధ సమస్యలను నిర్వహించుటలో ఉపయోగించే పద్ధతులు నేర్చుకునే విధానాల చేత విస్తృతపరచబడుతాయి. ఈ తరహాలో నేర్చుకునే విధానంలో ఒక ఉదాహరణ

(1) కేంద్రీకృత

(2) బిగ్గరగా

(3) నెమ్మదిగా

(4) ముద్రణాధారిత

**130.** మొక్కలు అనే అంశముతో పాఠం మొదలైంది. ఉపాధ్యాయుడు వాటి గురించి విద్యార్థుల అనుభవాన్ని అడుగుతారు. ఆ తరువాత ఉపాధ్యాయుడు విద్యార్థులను వివిధ బృందాలుగా విడగొట్టి వాళ్ళను మిరపచెట్టు బొమ్మను గీచి భాగాలు పెట్టమంటారు. అప్పుడు ఆ బృందాల ప్రతినిధులు తాము గీచిన చిత్రాలను తమకిచ్చిన అభ్యాసాన్ని వివరిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ....................

(1) ఒకటి మరియు రెండు

(2) మొక్కకు సంబంధించిన జ్ఞానాన్ని, చిత్రాన్ని గీయటాన్ని, పేరు పెట్టటాన్ని నేర్చుకొంటారు

(3) భాషలోని ఒక రూపాన్ని ఉపయోగించే విధాన్ని తెలుసుకొంటారు

(4) ఒకటి మాత్రమే

**131.** కవిత్వ పఠనము అనేది వాస్తవ వాచకాల పఠనము నుంచి విభిన్నంగా యుంటుంది. ఎందుకంటే పద్య పఠనములో విద్యార్థులు ఈ క్రింది వాటిలో ఒక పని చేయాల్సి వుంటుంది.

(1) ఎక్కువగా శైలిని అభినందిస్తూ సందేశాన్ని విశ్లేషించాల్సి యుంటుంది.

(2) మరింత తెలివైన వ్యాఖ్యానం

(3) అనుభూతి సంబంధమైన స్పందన సందేశాన్ని వైయక్తిక వ్యాఖ్యానంతో కలిపి యివ్వాల్సి వుంటుంది.

(4) వైయక్తిక స్పందన సందేశాన్ని విశ్లేషిస్తూ తెలివైన వ్యాఖ్యానంతో యివ్వాల్సి వుంటుంది.

**132.** ఒక వ్యాసాన్ని విశ్లేషించేటప్పుడు సంక్షిప్త సమాచారం అనేది ఎటువంటి పునఃశ్చరణ లేకుండా వ్యక్తీకరించబడే విభాగం.

(1) పరిచయం

(2) ముగింపు (Conclusion)

(3) రెండవ పేరా.

(4) మధ్యభాగము

**133.** ఉచ్చారణకు సంబంధించిన విషయంలో సాంకేతిక పరిజ్ఞానం తరగతి గదిలో లక్ష్య భాషా ఉపయోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ క్రింది వాటిలో సరియైన ఉదాహరణ కాదు

(1) పోడ్‌కాస్ట్ (podcast) రికార్డింగ్ చేసి వినటం

(2) పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో వివరణ యివ్వడం

(3) తెల్ల బోర్డు వాడకం

(4) రోల్ ప్లే (role play)

**134.** ఒక విదేశీ భాష తరగతి గదిలో అందరు విద్యార్థులు కేవలం తమ మాతృభాష మాత్రమే మాట్లాడగల కలిగినప్పుడు, ఉపాధ్యాయుడు ఈ క్రింది విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

(1) విద్యార్థులు క్రొత్త భాషలో నైపుణ్యం సంపాదించటానికి తమ మాతృభాష వినియోగాన్ని మానుకోవాలి

(2) లక్ష్య భాషను నేర్చటం సాధ్యం కాదని

(3) విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు పరస్పర స్పందన ద్వారా ఒక క్రొత్త భాషను నేర్చుకొంటున్నారని

(4) విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కావాలి

**135.** వ్రాయటంలో ఒక విద్యార్థి సరియైన పదజాలం తెలియక పోవుట వలన అతని/ఆమె భావాలను, అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయలేదు. అందుకు ఒక పరిష్కారం ............

(1) ప్రత్యేక తరగతి నిర్వహించి అందులో అప్పుడప్పుడు విని రాసేందుకు విద్యార్థులకు పదాలను యివ్వడం

(2) విద్యార్థుల చేత ఎక్కువగా కథల పుస్తకాలను చదివించడం వాటిలో తాము ఎదుర్కొన్న క్రొత్త పదాలను గూర్చి ఉపాధ్యాయుడు ప్రశ్నించటం

(3) విద్యార్థికి సరిపోయే విధంగా అంశాన్ని మార్చడం

(4) నేర్చుకోవటానికి, ఉపయోగించుకోవటానికి కొన్ని మాటల అర్థాల పట్టికను యివ్వడం

సూచనలు: ఈ క్రింది అంశాన్ని చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి **(136–144)** :

ప్రకృతి రహస్యాలను అన్వేషించడానికి మనిషికి ఉన్న మూలసాధనాలు జ్ఞానేంద్రియాలు. ఇవి మనిషికి అనుభవాన్ని కలిగిస్తాయి. ఈ అనుభవాలలోని సామ్యాన్ని కనిపెట్టి, బుద్ధి కొన్ని సత్యాలను ప్రతిపాదిస్తుంది.

ఆధునిక శాస్త్రవేత్త ఇంత తేలిక మార్గాల ద్వారా సంపాదించే జ్ఞానంతో తృప్తిపడదు. మానవుడు నాగరికత సాధించడానికి ఈ జ్ఞానం చాలదు. కాబట్టి శాస్త్రవేత్తలు మొట్టమొదట జ్ఞానేంద్రియాల హద్దులు తెలుసుకున్నారు. మన కన్ను చూసే 'కాంతితరంగాలు' చాలా తక్కువ. అంతకు అనేక రెట్ల తరంగాలు రేడియో తరంగాలు మొదలుకొని అతిసూక్ష్మమైన 'గామా' కిరణాలదాకా కంటికి కనిపించవు. కానీ అవి కూడా 'కాంతి' తరంగాల జాతికి చెందినవే. వాటిని విద్యుదయస్కాంత తరంగాలు అంటారు.

కొన్ని పరిస్థితులలో కన్ను కొన్ని కొన్ని భ్రమలకు లోనవుతుంది. సినిమా చిత్రాలు కదిలే బొమ్మలు, కదలలేని బొమ్మలను తెరమీద అతివేగంగా ఒకదాని తర్వాత మరొకదాన్ని కదిలించి చూపిస్తారు. అవే చలనచిత్రాలయ్యాయి. అప్పుడు కన్ను తాను చూసిన విషయాలను చెరిపెయ్యలేదు. అలాగే చెవులు అన్ని ధ్వనులనూ వినలేవు.

ఇంద్రియ జ్ఞానం మీదనే ఆధారపడి ఉంటే ఈనాడు మనకు రేడియోలు ఉండేవి కావు. విద్యుచ్ఛక్తి ఉండేది కాదు. ఆకాశంలో ఎక్కడో ఉన్న నక్షత్రాలలో ఏ ఏ పదార్థాలున్నాయో తెలిసేది కాదు. ఇంద్రియ జ్ఞానాన్ని విస్తరించడానికి శాస్త్రజ్ఞులు అనేక వేల సాధనాలు కల్పించారు. టెలిస్కోపులు, మైక్రోస్కోపులు, ఫోటోగ్రఫీ, ఎక్స్‌రేలు, చీకట్లో చూడటానికి వీలైన సాధనాలు, రాడార్ వగైరాలు.

శాస్త్రజ్ఞానం అనుభవం నుంచి కొన్ని ప్రతిపాదనలు చేస్తుంది. ఉదాహరణకు - లోహాలన్నీ ఘనపదార్థాల రూపంలో ఉంటాయి. ఈ ప్రతిపాదనను శాస్త్రం పరమ సత్యంగా పరిగణించదు. అందువల్ల పాదరసం కూడా లోహమే అని తెలిసినప్పుడు ఆ ప్రతిపాదనకు సవరణ వస్తుంది. శాస్త్ర ప్రతిపాదనలను మళ్ళీ మళ్ళీ రుజువుచేసిన మీదట అది సిద్ధాంతంగా ఆమోదం పొందుతుంది.

దృష్టి, వినికిడి, వాసనలను పసిగట్టే విషయంలో జంతువులు మానవుని కన్నా ఎంతో ముందున్నాయి. గబ్బిలాల వినికిడిశక్తి మనకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గాలిలోకి విసిరిన వస్తువులలో పురుగో, బంతో, కర్రో సులువుగా చీకట్లో గుర్తించే శక్తి

గబ్బిలానికుంది. ఒకే పరిమాణంలో ఉన్న ఆకులు, పురుగులు వంటి వాటిని ఆకారాలను బట్టి గుర్తించగలదు. ప్రతిధ్వనులను సెకండ్‌కన్నా తక్కువ కాలంలో విశ్లేషించగలదు. తిమింగలాలు, డాల్ఫిన్‌లకు ఉన్న ఇకోలొకేషన్ శక్తి, విశ్లేషణ శక్తి గబ్బిలాల కన్నా ఎక్కువ.

ప్రకృతి వైపరీత్యాలను ముందే పసిగట్టగల అద్భుత ప్రాణులు ఈ విశ్వంలో ఎన్నో ఉన్నాయి. క్రీ.పూ. వంద సంవత్సరాలకు పూర్వమే, జంతువులు భూకంపాన్ని ముందే పసిగట్టేవని పూర్వికులు చెబుతున్నారు. "లెనిన్‌కన్" ఒక చోట ఒక కర్మాగారం కలుగుల్లోంచి వందలకొద్ది ఎలుకలు హడావిడిగా బయటకు పరిగెత్తుకొచ్చాయి. వీధులలో వీటిని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అవి అలా వెళ్ళిన కొన్ని గంటలకే ఆ ప్రాంతంలో భూకంపం వచ్చింది. అలాగే చైనాలో ఒకసారి కలుగుల్లోంచి ఎన్నో పాములు బయటకి వచ్చాయి. అందరూ భయపడ్డారు. కొన్ని గంటల తర్వాత భయంకరమైన భూకంపం వచ్చింది. శ్రీలంకలో ఒకసారి ఎన్నో ఏనుగులు పరిగెత్తుతూనే ఉన్నాయి, అలా సుమారు ఐదు కిలోమీటర్లు పరిగెత్తాయి. మూడు గంటల తర్వాత సముద్రంలో సునామీ వచ్చింది. తుఫాను, సునామీ మొదలైన వాటిని ఏనుగులు 250 కి.మీ. దూరం నుండే ముందే పసిగట్టగలవని శాస్త్రజ్ఞులు నిరూపించారు.

**136.** మనిషికి అనుభవాన్ని ఇచ్చేది

(1) జ్ఞానేంద్రియాలు

(2) ప్రకృతి

(3) బుద్ధి

(4) నాగరికత

**137.** ఈ క్రింది వాటిలో ఒకటి నిజం. దాన్ని గుర్తించండి.

(1) జ్ఞానానికి ఇంద్రియాలకు సంబంధం లేదు

(2) జ్ఞానేంద్రియాలకు హద్దులు లేవు

(3) జ్ఞానేంద్రియాలకు పరిమితులున్నాయి

(4) జ్ఞానేంద్రియాలే సర్వస్వం

**138.** మనిషి కళ్ళు ............ లో భాగం

(1) వినికిడి జ్ఞానంలో

(2) గామా కిరణాలలో

(3) భ్రమలలో

(4) జ్ఞానేంద్రియాలలో

**139.** ఈ క్రింది వాటిలో ఒకటి నిజం. దాన్ని గుర్తించండి.

(1) రేడియో తరంగాలు కన్పించవు

(2) రేడియో తరంగాలు ఎర్రగా వుంటాయి

(3) రేడియో తరంగాలు చలించవు

(4) రేడియో తరంగాలను స్పష్టంగా చూడవచ్చు

**140.** టెలిస్కోపులు, మైక్రోస్కోపులు .......... విస్తరణ ఫలితం.

(1) దృష్టి జ్ఞాన

(2) స్పర్శ జ్ఞాన

(3) ఇంద్రియ జ్ఞాన

(4) వినికిడి జ్ఞాన

141. ప్రకృతిని అన్వేషించటానికి మనిషికున్న మూలసాధనాలు

(1) జ్ఞానేంద్రియాలు

(2) కళ్ళు

(3) చెవులు

(4) అక్షరాలు

142. సినిమా చిత్రాలు

(1) కదిలే బొమ్మలు

(2) కదలని బొమ్మలు

(3) ఆట బొమ్మలు

(4) కొయ్య బొమ్మలు

143. పాదరసం –

(1) ఘనపదార్థం

(2) అలోహం

(3) ద్రవలోహం

(4) లోహం

144. గాలిలో విసిరిన వస్తువులలో పురుగ్గో, బంతో, కర్రో సులువుగా గ్రహించగలిగే జీవులు –

(1) గద్దలు

(2) బల్లులు

(3) బొద్దింకలు

(4) గబ్బిలాలు

సూచనలు: ఈ క్రింది విషయమును చదివి సరియైన సమాధానములను ఎంచుకోనండి (145–150) :

ఆధునికతను గూర్చి కృతయుగమతి అయిన విశ్వనాథ అవగాహన ఇలా ఉంది: "ఇటీవలి శతాబ్దాల్లోని బ్రిటిష్ పరిపాలన వల్ల ఈ దేశానికి 'ఆధునికత' సంభవించిందనే అపోహ ఒకటి వ్యాప్తిలో ఉంది. నిజానికి ఆధునికత ఒకరి ద్వారా వచ్చేది కాదు. ఒక దేశం తన ప్రాచీనత, సంస్కృతులు పునాదిమీద పెంపొందిన స్వతంత్రమయిన ఆలోచనా విధానంతో, అనుభవాల విశ్లేషణతో ఇతరేతరమయిన ఆటపోట్టుల నుండి నిలువరించుకొని సాగించిన ఆచరణ విధానంతో ఆధునికతను ఎప్పటికప్పుడు సంపాదించుకుంటూ ఉంటుంది." పరిణామశీలమనేది ప్రకృతిలో ఉన్నట్లే మానవ జీవితంలోను, దానిని ఆశ్రయించుకొని రూపొందే సంస్కృతిలోనూ, మానవ మేధోజనితమైన నాగరికత లక్షణంలోను అనాదిగా కాలూనడం, అనుక్షణం తన గమనాన్ని నమోదు చేసుకొంటూ ఉండడం అందరూ గుర్తించిన విషయమే. ఈ చలనం, చైతన్యం, వైవిధ్యం లేనప్పుడు సృష్టి ఎప్పుడో నిరాసక్తంగా మారి ఉండేది. కానీ అనుక్షణ పరివర్తనశీలంగా, అనుస్యూత ప్రవాహంగా కొనసాగే ఆధునికత స్పష్టలక్షణ ప్రతిపత్తికి లొంగేది కాదు. ఆ చైతన్యం, చలనం ఒక సమాహారరూపాన్ని పొంది గతం నుంచి విడివడినప్పుడే సామాన్యులు దాని మీద ఒక ఆధునికతా ముద్రను వేయగలరు. విశ్వనాథ ఒక శాస్త్రీయమైన అవగాహనతో ఆధునికతను విశ్లేషించి ఆ పునాది మీద తన సాహిత్యసౌధాన్ని నిర్మించాడు. ఈ విశ్వాసంతోనే విశ్వనాథ తన నవలానిర్మాణ కౌశలంతో సాధారణ చరిత్రకారుల కందని ఒక ఉన్నత స్థాయి చరిత్రను దర్శించాడు. ఇదంతా అనేకులకు కళాత్మక చారిత్రక సత్యంగా మాత్రమే కనిపిస్తుంది గానీ యథార్థచరిత్ర అనే నమ్మకాన్ని కలిగించదు. ఈ పని భారతదేశంలో విశ్వనాథ వంటివారు అనేకులు చేశారు. విశ్వనాథ బహుపురాతన కాలానికి సంబంధించిన యోచనతో పాటు మధురనాయక రాజుల కాలం దాకా తన ఆధునికతా స్వప్నాన్ని విస్తరింపజేశాడు. భూదేవ ముఖోపాధ్యాయ చరిత్రకు సన్నిహితంగా ఉందని అందరూ విశ్వసించే రీతిగా మూడవ పానిపట్టు యుద్ధం ముగిసిన

**145.** ఈ క్రింది వాటిలో ఒకటి నిజం కాదు. దాన్ని గుర్తించండి

(1) ఆధునికతను మనకు బ్రిటిష్‌వారు తెచ్చారు

(2) ఆధునికత బ్రిటిష్ పాలన ఫలితం

(3) ఆధునికత బ్రిటిష్ పాలన ఫలితం కాదు

(4) బ్రిటిష్ పాలనకు ముందు మనకు ఆధునికత లేదు

**146.** ఆధునికత -

(1) సాంప్రదాయ బద్ధమైనది

(2) అస్థిరమైనది

(3) స్థిరమైనది

(4) ప్రగతి నిరోధకమైనది

**147.** ఆధునికతకు ............ సంబంధము వున్నది

(1) అంధః విశ్వాసానికి

(2) ప్రాచీన ఆలోచనకు

(3) స్వతంత్ర ఆలోచనకు

(4) మధ్యయుగ ఆలోచనకు

**148.** ఈ క్రింది వానిలో ఒకటి నిజం కాదు. అది ఏది?

(1) ఆధునికత అనాగరిక లక్షణం

(2) ఆధునికత నాగరిక లక్షణం

(3) ఆధునికత చలనశీలం

(4) ఆధునికత ప్రవాహశీలి

**149.** కళాత్మక చరిత్ర అంటే

(1) కళ చరిత్రని నిరూపించడం

(2) కళ ద్వారా చరిత్రను చిత్రించడం

(3) కళకి సంబంధించిన చరిత్ర వ్రాయడం

(4) కళకు చరిత్రకు మధ్య తేడాను చూపించడం

**150.** విశ్వనాథ ఆధునికతను

(1) నిరూపించారు

(2) సంకుచితంగా చూచారు

(3) కుదించారు

(4) విస్తృత పరిచారు

SPACE FOR ROUGH WORK

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి లేదా నలుపు బాల్-పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

2. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

3. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

4. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

5. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

6. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

7. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

8. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.

9. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్స్ వాడుట నిషేధం.

10. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

11. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితులలోనూ వేరు చేయకూడదు.

12. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :**

1. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with Blue/Black Ballpoint Pen on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
2. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
3. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
4. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
5. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the Examination Hall/Room.
6. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
7. No candidate, without special permission of the Superintendent or Invigilator, should leave his/her seat.
8. The candidates should not leave the Examination Hall without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet, a second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case.
9. Use of Electronic/Manual Calculator is prohibited.
10. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
11. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
12. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Room/Hall. *The candidates are allowed to take away this Test Booklet with them.***

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर-पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह नीले/काले बॉलपॉइंट पेन से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
2. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर-पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
3. परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
4. परीक्षा पुस्तिका/उत्तर-पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाजिरी-पत्र में लिखें।
5. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-कार्ड के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
6. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-कार्ड दिखाएँ।
7. अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
8. कार्यरत निरीक्षक को अपना उत्तर-पत्र दिए बिना एवं हाजिरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाजिरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर-पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा।
9. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
10. परीक्षा हॉल में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा।
11. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर-पत्र का कोई भाग अलग न करें।
12. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी कक्ष/हॉल छोड़ने से पूर्व उत्तर-पत्र निरीक्षक को अवश्य सौंप दें। *परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***